అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర - యలమంచిలి : వివిధ శాఖల అధికారులు సంబంధిత పనులను ఆ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలతో చర్చించి సమన్వయంతో పనులు చేపట్టాలని మండల పరిషత్ అధ్యక్షులు బోధపు గోవిందు అన్నారు. మంగళవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గోవిందు ప్రతి శాఖ అధికారులు వివరణ కోరుతూ అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ తెలిసే విధంగా సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను తెలియజేశారు. సర్పంచులు ఎంపీటీసీ ఎంతో అధికారులు కలిపి కార్యక్రమాలు చేయాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, ఎంపీడీవో కొండలరావు, డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

యూరియా బ్లాక్ మార్కెట్ అరికట్టాలి ... రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - చోడవరం : ఆగస్టు 26, ఖరీఫ్ సీజన్ లో రైతాంగానికి అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎరువుల్లో నకిలీలు, అధిక ధరలకు అమ్ముతున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రైతు సంఘం కార్యాలయంలో మీడియాతో సమావేశమైన కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ విజిలెన్స్ దాడులపై ఎరువుల్లో కల్తీలు సృష్టిస్తున్న వ్యాపారులకు ముందుగానే సమాచారరం అందిస్తున్న వ్యవసాయ ఉన్నతాధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి, చెరకు పండిస్తున్న రైతాంగానికి యూరియా సక్రమంగా అందక ఎరువుల దుకాణాల వద్ద నిద్రాహారాలు లేకుండా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో రైతాంగం అవసరాలు దృష్టిలో ఉంచుకున్న ఎరువుల డీలర్లు అధిక ధరలు, నకిలీ ఎరువులు అమ్ముతూ రైతాంగాన్ని, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని తెలియజేశారు. ఎరువుల డీలర్లు సిండికేట్‌గా ఏర్పడి, వ్యవసాయ ఉన్నతాధికారిని లంచాలతో మచ్చిక చేసుకుని విజిలెన్స్ ఇతర ఉన్నత అధికారుల దాడులను ముందుగానే పసిగట్టి ఎరువుల అమ్మకాల్లో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. తూతూ మంత్రంగా దాడులు జరిపి, కేసులపై ఎటువంటి పురోగతి లేకుండా రైతులకు యూరియా అందకుండా అన్యాయం చేస్తూ, అక్రమార్కులతో చేతులు కలిపిన అధికారులు బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారులు స్థానికంగా ఎరువులు బ్లాక్ మార్కెటింగ్, నకిలీలు అధిక ధరలు చేపడుతున్న ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ వ్యాపారస్తులపై పి.డి. చట్టాన్ని ప్రయోగించాలని, రైతాంగానికి సరసమైన ధరలకు యూరియా సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అధికారులు రైతాంగానికి న్యాయం చేయని పక్షంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని దానికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుర్ల దొరబాబు, కాపరపు సత్యనారాయణ, వ్య.కా.సం.లు, రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

రాజానగరంలో అరుదైన వ్యాధితో బాధపడుతున్న మహిళ... సుమారు రూ.10 లక్షల ఖర్చు

విశాలాంధ్ర - పాయకరావుపేట : అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలంలోని, వెంకటనగరం గ్రామ శివారు రాజానగరంలో చేపల రాము తల్లి అనే మహిళ అరుదుగా వచ్చే లీష్మానియాసిస్ వ్యాధితో బాధపడుతుంది. గత రెండు నెలలుగా ఈ వ్యాధితో బాధపడుతూ 11 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. పలు రకాల పరీక్షలు, వైద్యం కోసం సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అయినట్లు బంధువులు చెప్తున్నారు. పలు ఆసుపత్రులలో వైద్యం చేయించినప్పటికీ నయం కాకపోవడంతో మూడు రోజుల క్రితం రాము తల్లిని స్వగ్రామం తీసుకొచ్చారు. రూ.9 వేలు ఖరీదైన రోజుకు మూడు ఇంజక్షన్లు ఇవ్వాల్సి ఉండగా, గత మూడు రోజులుగా ఇవ్వడం లేదు. ఆరోగ్యం రోజు రోజుకి క్షీణించడంతో బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే రాము తల్లి కి అరుదైన వ్యాధి సోకిందని చుట్టుపక్కల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి ఇతరులకు సోకకుండా రాము తల్లికి మెరుగైన వైద్యం చేయించేందుకు ఆసుపత్రికి తరలించాలని కోరుతున్నారు.

హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో కదిలిన వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు

రాజానగరం గ్రామానికి చెందిన రాము తల్లికి అరుదైన వ్యాధి సోకిందని, ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు కదిలారు. రాము తల్లికి అరుదైన వ్యాధి ఉందని వైద్యులకు తెలిసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. హోంమంత్రి అనిత ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హైమావతి మండలంలోని మంగవరం, శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న రాము తల్లి బంధువులను ఆసుపత్రికి పిలిపించి పరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రిలో చేరేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. చికిత్స కోసం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో రాము తల్లి ఇంటి వద్ద పంచాయతీ అధికారులు పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు.

మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ : రాంకీ ఫౌండేషన్, విశాఖ ఫార్మాసిటీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఫార్మాసిటీ లోని శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ భక్షి ముఖ్యఅతిథిగా హాజరై గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలకు స్వస్తి చెప్పి మట్టి విగ్రహాలనే వినియోగించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె. శ్రీకాంత్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ పరిరక్షణ నిపుణులు వీటిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ కోఆర్డినేటర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

దొంగిలించిన బైక్ పై గంజాయి రవాణా : ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర - కే కోటపాడు : దొంగిలించిన మోటార్ సైకిల్ పై అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని స్థానిక పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. కే కోటపాడు ఎస్ఐ ధనుంజయ్ అందించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం తన స్టేషన్ పరిధిలో వాహన తనిఖీ లు చేస్తున్నప్పుడు పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు పోలీసులును చూసి పారిపోతుండగా పట్టుకున్నామని అన్నారు. కాకినాడకు చెందిన 21 సంవత్సరాల చక్కా దుర్గాప్రసాద్ వనమాడి జానకిరామ్ అనే యువకులు అరుకు ఏజెన్సీ నుండి గంజాయి కొనుగోలు చేసి అక్కడే పార్క్ చేసి ఉంచిన బజాజ్ పల్సర్ బైక్ ను దొంగలించి కాకినాడకు బయలుదేరారు. పోలీసులను చూసి బైకు వదిలి పారిపోతుండగా పట్టుకున్నామన్నారు. వారిని అదుపులో తీసుకుని విచారించగా వారి వద్ద రెండు కేజీల గంజాయి దొరికింది. గంజాయితో పాటు సెల్ఫోన్ బైక్ ను స్వాధీనం చేసుకున్నా మన్నారు. దొంగిలించిన బైక్ దుంబ్రిగూడ పోలీస్ స్టేషన్లో ఇప్పటికే కేసు నమోదు అయిన సొత్తుగా గుర్తించామని ఎస్సై తెలిపారు.

సర్వసిద్ధి గ్రామంలో పర్యటించిన డిఎంఅండ్ హెచ్వో

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో సర్వసిద్ధి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హైమావతి పర్యటించారు. గ్రామంలోని కందలాడ సతీష్ అనే వ్యక్తి వికలాంగుల పెన్షన్ పెంచాలని పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు .దీంతో జిల్లా వైద్యాధికారి గ్రామంలోని సతీష్ కుమార్ ఇంటికి వెళ్లి అక్కడ పరిస్థితిని పరిశీలించి విచారించారు. అనంతరం గ్రామంలోని పిహెచ్ సి సేవలను గురించి అడిగి తెలుసుకుని స్థానిక పీహెచ్ లో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : వినాయక చవితి పురస్కరించుకొని మండలంలో పలువురు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నారు. స్థానిక శాఖా గ్రంధాలయం సమీపంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్, వికాస తరంగిణి సభ్యులు చిక్కాల శ్రీనివాసరావు, కట్టా వీరబాబు, నాని, వామాల లక్ష్మణ రావు పాల్గొన్నారు. అలాగే ఎస్సిహెచ్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస పట్నాయక్, గొర్రెల రాజ బాబు, నారపురెడ్డి పద్మావతి, చంటి స్వామి పాల్గొన్నారు.

పర్యావరణహితంగా మట్టి గణపతులను పూజించడం మన బాధ్యత

కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో 4 వేలు మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక : పర్యావరణహితంగా మట్టి గణపతులను పూజించడం మన బాధ్యత అని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వర రావు అన్నారు. మండలంలో పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో సుమారు 4000 మట్టి వినాయకులను మంగళవారం ప్రగడ నాగేశ్వరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ వినాయక చవితిని ప్రజలందరూ ప్రకృతి సిద్ధంగా మట్టి వినాయకుడిని పూజిస్తూ ప్రకృతి సంబంధ వస్తువులతోనే విఘ్నాధిపతిని పూజించాలన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్లో చేసిన విగ్రహాలను నదులలో నిమజ్జనం చేయడం వలన నదులలో పూడికలు ఏర్పడి ప్రవాహానికి ఆటంకంతోపాటు నీరు కాలుష్యమౌతుందన్నారు.అంతేకాక నదుల్లో జీవించే జీవులకు హాని కలుగుతుందన్నారు. పూజ ద్రవ్యాలలో ప్లాస్టిక్ వస్తువులను, ప్లాస్టిక్ అలంకరణను నిరోధించాలన్నారు. వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు, గ్రామశాఖ అధ్యక్షుడు దాడి శివ, క్లస్టర్ ఇంచార్జ్ ఉల్లింగల గోవింద, మళ్ల శేషు, బుజ్జి, జగన్నాథరావు, గంగాజీ, నాగేశ్వరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి లక్ష్మణరావు, కట్టుమూరి చిత్తేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

సేనతో సేనాని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నక్కపల్లి : ఈనెల విశాఖపట్నం జరగబోయే సేనతో సేనాని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన నాయకులు తోట నగేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విశాఖపట్నంలో ఈనెల 28 29 30 తేదీలలో రాష్ట్రస్థాయి సేనాతో సేనాని విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశాలకు జనసేన కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు వీర మహిళలు పార్టీ సభ్యత్వం పొందిన వారు తప్పనిసరిగా హాజరు అవ్వాలని తెలిపారు. ఈ సమావేశాల్లో నాయకులు మాట్లాడరని పార్టీ కార్యకర్తలే మాట్లాడతారని అన్నారు. కార్యకర్తల అభిప్రాయాలు సేకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర జనసేన అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని గ్రామపంచాయతీ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో 9000 పంచాయతీలలో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించి వరల్డ్ రికార్డును సృష్టించారని తెలిపారు. విశాఖపట్నంలో జరగబోయే విస్తృతస్థాయి సమావేశాలకు తప్పనిసరిగా కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనసేన నాయకులు ఆకేటి గోవిందరావు ఉప్మాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్ అప్పలరాజు సూరిబాబు ఎలమంచిలి చంద్ర రావు మెరుగు మహేష్ బంగారు రాజు రాము రాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు

తుఫానుల్లో తాగునీటి కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - యలమంచిలి : తుఫాను, వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా తాగునీరు ఇబ్బంది లేకుండా అందించే ఏర్పాట్లు అధికారులు చేపట్టాలని మున్సిపల్ చైర్పర్సన్ పిల్లా రామాకుమారి కోరారు. మంగళవారం నాడు జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్పర్సన్ రమా కుమారి మాట్లాడుతూ ఇప్పుడు వర్షాకాలం కారణంగా డ్రైనేజీలు శుభ్రత, రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడటం, శానిటేషన్ విధిగా పాటించాలని, అలాగే వినాయక మండపాలు వద్ద శుభ్రత పాటించాలన్నారు. 23వ వార్డు కొక్కిరాపల్లి కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ చేస్తున్న నిరసనకు స్పందించిన రమాకుమారి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు కోసం జనాభా సంఖ్య చాలక గ్రామీణ పంచాయతీలను ఇందులో విలీనం చేయడం ద్వారా వారు ఉపాధి పనులు కోల్పోవడం వాస్తవం దీనిపై ప్రభుత్వం కూడా కొనరాలోచించాలని కోరారు. అనంతరం వైస్ చైర్మన్ అరేపు గుప్తా మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టుల మధ్య గ్యాప్ ఏర్పడి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని దీని సరిచేయాలని కోరారు. అలాగే మున్సిపాలిటీలో సచివాలయం నుండి ఒక అడ్మిన్ అన్న మున్సిపల్ సమావేశానికి వస్తే ఆ వార్డులో సమస్యలపై వారు దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సచివాలయం ఉద్యోగస్తులు హాజరు కాకపోవడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్ రాజు జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పనుల నివేదికను సమావేశంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు పర్యావరణానికి మేలు : ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - కే.కోటపాడు : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలనే పూజించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం కే.కోటపాడు రామకోవెల ప్రాంగణంలో మహిళలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వివిధ రసాయనరంగుల విగ్రహాలు ఆకర్షణీయంగా ఉంటాయని వాటి వల్ల మానవ మనుగడపై తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా హానికారక విగ్రహాలు వినియోగించడంతో నీరు భూమి కలుషితం అవుతున్నాయి అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు యువకులు మేధావులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనుండి ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్ దేశం నాయకులు దాడి ఎరుకనాయుడు డోకల నరసింహమూర్తి జూ రెడ్డి రాము బండారు నరసింహనాయుడు సబ్బవరపు రామనాయుడు ఎంపీడీవో సాంబశివరావు ఎంఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 28 నుండి ఉచితంగా ఎంఎస్ఎంఈ శిక్షణ

విశాలాంధ్ర - సబ్బవరం : మండలం లోని అసకపల్లి కాలనీ లో సామాజిక భవనం నందు వరల్డ్ బ్యాంక్ సౌజన్యంతో త్రెడ్జ్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో నిరుద్యోగులకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎం ఎస్ ఎం ఈ లో శిక్షణ ఈ నెల 28 నుండి ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్ పి.విజయ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ రెండవ బ్యాచ్ ఈ నెల 28వ తేదీ నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు జరుతుందన్నారు. బ్యాచ్ కు 30 మందికి ఔత్సాహికపారిశ్రామికవేత్తలకు, నిరుద్యోగులకు ఎంఎస్ఎంఈలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో పారిశ్రమ ఏర్పాటు, అందులో లాభనష్టాలు,ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బడ్జెట్ కార్యాచరణ,ప్రస్తుత కాలంలో సులువుగా అందరినీ చేరుకునేలా ఆన్లైన్ బిజినెస్ లు గూర్చి తరగతులు నిర్వహించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 20 రోజులపాటు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2:30 వరకు ఉంటుందన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి ఎం ఎస్ ఎం ఈ సర్టిఫికెట్ మరియు ఉద్యం రిజిస్ట్రేషన్, పెన్, బుక్స్ ఉచితంగా ఇవ్వబడతాయన్నారు. 18 సం౹౹ల నుండి 40 సం౹౹లు కలిగిన స్త్రీలు మరియు పురుషులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే అభ్యర్దులు రెండు పాస్ ఫోటో, ఆధార్ కార్డు, కుల ధ్రువపత్రం, విద్యార్హత దృవపత్రాలు తీసుకురావాలన్నారు. వివరములకు దిగువ ఫోన్ నెంబర్‌కు సంప్రదించలన్నారు. కోఆర్డినేటర్,9963174608.

ఘనంగా సిరిగిరి కొమరయ్య 27వ వార్షిక ఆరాధన మహోత్సవం



విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని శ్రీధర శివరామ దీక్షిత ఆచలగురు సాంప్రదాయకులు శ్రీ బోదానంద కాయత వెంకటాచార్య ప్రియ శిష్యులు సిరిగిరి కొమరయ్య 27వ వార్షిక ఆరాధన మహొత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సిరిగిరి సమ్మయ్య ఆధ్వర్యంలో వారి స్వగృహం లో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి శ్రీ విమలానంద బొంగు జోగరావార్యులు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి ప్రవచనాలు చెప్పారు. ఈ పూజలలో ఉదయం 5 గంటలకు మేలుకొలుపు, ఆరు గంటలకి గురువు గీతా పారాయణం, నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఛత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి పలువురు భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి ఆచారి పరమానంద, జి.ధర్మారావు, జి.లక్ష్మి, బ్రహ్మానందం, బొందు రామారావు, జనపరెడ్డి నర్సింగరావు, ఆదారి నూకరాజు, పాస్తం వెంకటేశ్వర్లు, పరిమళ రాములు, అనుమల ధర్మవతమ్మ, గండి దేముడు పలువురు భక్తులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక : మేజర్ పంచాయతీ మునగపాక గ్రామంలో వినాయక చవితి సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 500 మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో మనమంతా భాగమవుదాం అన్నారు. రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గిద్దాం అన్నారు. వినాయక చవితి వేడుకలను యలమంచిలి నియోజకవర్గంలో ప్రజలందరూ ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, వైసీపీ నాయకులు ఆడారి కాశీబాబు, మాజీ పిఎసిఎస్ చైర్పర్సన్ కోనపల్లి రామ్మోహనరావు, తిమ్మరాజుపేట గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్, మాజీ ఎంపీటీసీ రాజాన బుజ్జి, ఆదారి లక్ష్మణరావు పాల్గొన్నారు.

మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేసిన కైట్స్

విశాలాంధ్ర - అచ్యుతాపురం : పర్యా వరణహితంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవడానికి కైట్స్ కాలేజ్ ఆధ్వర్యంలో మంగళవారం 500 మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన నీటి కాలుష్యం పెరుగుతున్నందున, మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇషాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ధర్మిరెడ్డి వెంకట్, విష్ణు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అడిగర్ల సుధీర్, కైట్స్ విద్యా విహార్ స్కూల్ కరెస్పాండెంట్ రెడ్డి గణేష్, కైట్స్ కాలేజ్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్లు విల్లూరి ప్రసాద్, అడిగర్ల శంకర్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ముఠా కార్మికుల సమగ్ర చట్టం చేయాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకారం ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో అనకాపల్లి జిల్లా ముఠా కార్మిక సంఘం జిల్లా మహాసభ ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఠా కార్మికులకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.లాలం నరసింహారావు అధ్య క్షతన జరిగిన ఈ మహాసభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, గనిశెట్టి సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ కే సోమునాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రీ అప్పారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కే.నానాజీ, కర్ణం వెంకట్రావు, కనకాల అప్పలరాజు, సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లెక్చరర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ : విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల కెమిస్ట్రీ లెక్చరర్ జి.శ్రీధర్‌ని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా నాయ కురాలు పి.మాణిక్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె పోలీస్ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావుకి మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులే అమ్మాయిలపై చేతులు వేయడం, తాకడం వంటి వికార చేష్టలకు పాల్పడ్డం దుర్మార్గం అన్నారు. ఈ సంఘటన జరిగిన దగ్గర నుంచి విద్యార్థినిలు తీవ్ర భయాందోళనకు గురవు తున్నారని పేర్కొన్నారు. లైంగిక వేధింపులు, అసభ్యంగా ప్రవర్తించన ఘటనపై సమగ్రంగా విచారణ చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ ఘటనలో విద్యార్థినీలను తల్లిదండ్రులు పాఠశాలలు, కళాశాలలకు పంపాలంటే భయపడే పరిస్థితి వస్తుందని దీని ద్వారా మహిళలు చదువుకి దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన చెందారు. తప్పుడు అధ్యాపకుల వల్ల విద్యార్థినీలు చదువుకు దూరం కావాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా ఘటనలు జరిగినప్పుడు హడావిడి చేయడం కాకుండా రెగ్యులర్గా విద్యార్థినీల దగ్గరకు వెళ్లి నిర్భయంగా వారి సమస్యలను తెలియజేసే వాతావరణన్ని సృష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకురాలు మన్యాల బంగారమ్మ, సెక్రటరీ తుంపాల అన్నపూర్ణ, హసీనా బేగం తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి

విశాలాంధ్ర - కశింకోట : వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, మంగళవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి కశింకోట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డీఐజీ కి ఎస్పీ తుహిన్ సిన్హా , సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, సీఐ అల్లు స్వామి నాయుడు పూలమొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ ,పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, దర్యాప్తు విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, మత్తు పదార్థాలు వాడేవారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, వారిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు తమ బ్యాంకు ఖాతాలు, వ్యక్తిగత వివరాలు సురక్షితంగా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసి బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కఠినంగా అమలు చేయాలని సూచించారు. కేసుల రికవరీ శాతం పెంచాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించి, ప్రతి మహిళకు రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామస్థాయి వేదికల ద్వారా నేరాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు చేరవేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. నేరాలు నివారించేందుకు మరియు నేరస్తులను గుర్తించేందుకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి అవి ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, నేరాలను అరికట్టడంలో కృషి చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను స్వయంగా విని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , డీఎస్పీ ఎం.శ్రావణి, సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం గింజపై వినాయకుడి ప్రతిరూపం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామానికి చెందిన నెయిదొండ గోపాల్ అనే సూక్ష్మ కళాకారుడు వినాయక చవితి సందర్భంగా బియ్యం గింజపై వినాయకుడి ప్రతిరూపాన్ని తీర్చిదిద్దారు. ఇప్పటికైనా ఎన్సిల్‌తోను, నబ్బులతోనూ అద్భుతమైన చిత్రాలను నఅష్టిస్తున్నారు. ప్రస్తుతం వినాయక చవితి సందర్భంగా బియ్యపు గింజపై వినాయకుడి చిత్రాన్ని తయారు చేయడంతో పలువురు గోపాలకు అభినందనలు తెలియజేస్తున్నారు.

వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అన్ని రకాల పరిశుభ్రత, భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులకు ఆదేశించారు. ఆహారం కలుషితం కాకుండా హాస్టల్ వార్డెన్లు అప్రమత్తతగా ఉండాలని, అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలు గుర్తించి , విద్యార్థులను పూర్తి సురక్షిత భవనాలలో ఉంచాలన్నారు. పూర్తి భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లాలో సాంఘిక సంక్షేమ,. వెనకబడిన తరగతుల, ట్రైబల్ వెల్ఫేర్, గురుకులాలు, ఇంటర్మీడియట్, విద్యా శాఖ, కాలేజీ ఎడ్యుకేషన్ తదితర అధికారులతో వసతి గృహాల పరిశుభ్రత, ప్రవేశాలు , పిల్లల భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సంక్షేమ వసతి గృహాలలో అన్ని రకాల పరిశుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని వసతి గృహాలలో వెంటనే వాటర్ ట్యాంకులు శుభ్రపరిచి, క్లోరినేషన్ తప్పక చేయాలని అన్నారు. ఇది ప్రతి పదిహేను రోజుల వ్యవధిలో తప్పకుండా చేయాలని పేర్కొన్నారు. ఆహారం కలుషితం కాకుండా వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడగాలి అన్నారు. వసతి గృహాలలో ఎక్కడా చెత్త, వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. ప్రతి స్విచ్ పాయింట్ పూర్తి భద్రతగా ఉండాలని అన్నారు. ప్రతి వసతి గృహంలో దోమల తెరలు అన్ని కిటికీలకు తప్పక ఉండాలని, లేని చోట వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి చేతి పరిశుభ్రత చేసేలా అలవాటు చేయాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు అందించాలని సూచించారు. ప్రథమ చికిత్స కిట్లు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి నెలా మెడికల్ స్క్రీనింగ్ క్రమం తప్పకుండా చేసి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్వహణ నక్రమంగా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నిరంతర నీటి సరఫరా, పరిశుభ్రత, ఫ్యాన్లు, వెలుతురు సరిగా ఉండేలా లైటింగ్ ఉండాలన్నారు. నిబంధనల మేరకు మెనూ పాటించాలని, వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు విధిగా చాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులచే పనులు చేయించరాదన్నారు. బాలికల వసతి గృహాలలో ప్రహరీ, ఫెన్సింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వసతి గృహాలలో నైట్ వాచ్మెన్లు ఉండాలన్నారు. ప్లస్ టూ వసతి గృహాలలో నైట్ వాచ్మెన్లు విధిగా పరిస్థితులు గమనించాలన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని వసతి గృహాలలో , కళాశాలల లో ప్రవేశాలు శత శాతం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల, సాంఘిక, గిరిజన సంక్షేమ అధికారులు కె. శ్రీదేవి, రామనందం, మంగవేణి, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ పాఠశాలల కో- ఆర్డినేటర్లు, వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మోడల్ స్కూల్, కె.జి.బి.వి. ల ప్రిన్సిపాల్స్, వసతిగృహ సంక్షేమ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసులో కూతుర్లే నిందితులు ..ప్రధాన సూత్రధారిగా మరిది

ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులో కూతుర్లే నిందితులుగా గుర్తించామని, ప్రధాన సూత్రధారిగా మృతురాలి మరిది ఉన్నాడని ఎస్పి తుహీన్ సిన్హా తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. ఈనెల 14న బాట జంగాలపాలెం అడవి ప్రాంతంలో సగం కాలిన మహిళ మృత దేహాన్ని గుర్తించిన స్థానికులు ఆ గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ పడాల వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోలీసు దర్యాప్తు చేపట్టుగా కూర్మం పాలెం దగ్గర రాజీవ్ నగర్ కు చెందిన బంకిళ సంతు (37) గా గుర్తించినట్లు తెలిపారు. మృతురాలు సంతు కుటుంబ ఆస్తులు , ఆర్థిక సమస్యలపై వివాదాల కారణంగా విడిగా జీవిస్తుందని ఆమె భర్త ఖతార్‌లో పనిచేస్తున్నాడని వారి దాంపత్య జీవితం సరిగా లేదని కూతుళ్లతో (అనుష , చిన్న కూతురు) కూడా గత కొన్నేళ్లుగా తరచు గొడవలు, క్రమశిక్షణ సమస్యల కారణంగా కుటుంబములో సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇద్దరు కూతుళ్లు తల్లిపట్ల అసహనం, కోపంతో ఉన్నారని తెలిపారు.. మృతురాలు మరిదైన ఏ 1 మురళీధర్‌తో కూడా ఆమెతో ఘర్షణలు పడుతూ కుటుంబ ఆస్తుల అమ్మకాల నుండి వచ్చిన డబ్బును వృథా చేసిందని, కుటుంబానికి చెడ్డపేరు తెచ్చిందని అతను ఆరోపించేవాడని గతంలో పోలీస్ స్టేషన్‌లో పలు వివాదాలు నమోదు అయినట్లు తెలిపారు.ఇటీవల వారి మధ్య వివాదాలు మరింతగా పెరిగాయి . ఎందుకంటే మృతురాలు తన చిన్న కూతురిని అపహరించి ఒడిశాకు తీసుకెళ్లారని ఆరోపిస్తూ కేసు వేసింది. అలాగే ఏడాది క్రితం భర్తపై వేధింపుల కేసు కూడా పెట్టిందని తెలిపారు. ఈనెల13 న చిన్న కూతురు హాస్టల్ నుండి ఇంటికి వచ్చింది. అక్కడ తల్లికి చెందిన మొబైల్ ఫోన్‌లో అశ్లీల / నగ్న ఫోటోలు అనేక అక్రమ కాల్ రికార్డులు చూసి. షాక్‌కు గురై, అవమానంగా భావించి వెంటనే తన అక్క అనుషకు చెప్పగా ఇద్దరు కూతుళ్లు తీవ్రంగా కలత చెంది. తల్లిని ఎదిరించాలని నిర్ణయించుకున్నారు. వారు ఏ 1 మురళీధర్‌కు కూడా ఈ విషయం చెప్పారు. అప్పటికే ఆస్తి వివాదాల వల్ల మృతురాలు సంతుపై కోపం తో ఉన్న మురళి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నాడు. ఆమె ప్రవర్తన కుటుంబానికి చెడ్డపేరు తెచ్చిందని, ఆమెను శాశ్వతంగా అంతమొందించి తొలగించాలని కూతుళ్లను ప్రేరేపించినట్లు తెలిపారు.ఏ 1మురళీధర్, అనుష, సి ఐ సి ఎల్ ముగ్గురు కలిసి 13 రాత్రి సంతును హత్య చేయాలని ప్లాన్ చేసి 1 పెట్రోల్‌ను ప్లాస్టిక్ సీసాలలో తెచ్చుకున్నాడు. మంచం గుడ్డల నుండి ముక్కలు చించి కట్టడానికి తాడుల్లా సిద్ధం చేశారు.సంతు హాల్లో నిద్రపోతే దాడి చేయాలని వేచి చూసి అర్ధరాత్రి సమయంలో ఏ1 మురళీధర్ ఆమె ఛాతిపై కూర్చుని, తువాలుతో మెడ బిగించి ఊపిరాడకుండా చేశాడు. అనుష తల్లి నోరు పట్టుకుని అరవకుండా అడ్డుకుంది. సిఐ సిఎల్ చేతులను పట్టుకుని తువాలు బిగించడంలో సహాయం చేసింది. కొన్ని నిమిషాల్లో సంతు మరణించింది. అనంతరం చేతులు, కాళ్లు మంచం గుడ్డ ముక్కలతో కట్టేశారు. మొబైల్ ఫోన్‌ను సాక్ష్యాలను దొరకకుండా చేయడానికి దాచి వేసి మృతదేహం దొరకకుండా సాక్ష్యాలను నాశనం చేసి, దర్యాప్తు తప్పుదోవ పట్టించడానికి ఏ 1 తన స్నేహితుడు మోహన్‌కి చెందిన స్విఫ్ట్ డిజైర్ కారు తీసుకువచ్చి మిగతా ఇద్దరి స్నేహితుల సహాయంతో శవాన్ని కారు లో పెట్టి దువ్వాడ ఫ్లైఓవర్ , సబ్బవరం హైవే బటజంగలపాలెం గ్రామం వైపు తీసుకువెళ్లి హైవే నుండి సుమారు 150 అడుగుల దూరంలో, ఒక అటవీ ప్రాంతంలో శవాన్ని నేలపై పెట్టి, పెట్రోల్ పోసి నిప్పు పెట్టి శవం పూర్తిగా మంటల్లో కాలిపోయింది ని నిర్ధారించుకున్న తరువాత, ఇంటికి తిరిగి వచ్చి వాహనాన్ని శుభ్రం చేసి సాధారణంగా ఉన్నారని తెలిపారు. దర్యాప్తులోమృతి రాలి మొబైల్‌లో నగ్న ఫోటోలు ఉన్నట్టు నిర్ధారణ,ఏ 1 సిమ్ కార్డులను కావాలనే ధ్వంసం చేశాడని తెలిపారు. నిందితులు మురళీధర్, అనూష లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని, సిఐసిఎల్ ను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. మృతదేహాన్ని తరలించిన స్విఫ్ట్ డిజైర్ కారును ఫోరెన్సిక్ పరీక్షకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఎస్.రాయవరంలో మట్టి వినాయకుల పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరం గ్రామంలోని మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ కొణతాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా సుమారు 500 మట్టి విగ్రహాలతో పాటు గణపతి వ్రతం పుస్తకాలను అందజేశారు .మొదటి విగ్రహాన్ని స్థానిక సర్పంచ్ భూపతి అప్పారావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుర్ర కాశి అద్దాల భద్ర రావు మడుగుల త్రిమూర్తులు పేపకాయల సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కిటకిటలాడిన అడ్డు రోడ్డు మార్కెట్: వినాయక చవితి సందర్భంగా మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డు రోడ్డులో భక్తులతో కిటకిటలాడింది. వినాయకుడు పూజ సామాగ్రి కొనుగోలు చేయడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు రావడం కొనుగోలు చేయడంతో మార్కెట్ అంతా సందడిగా నెలకొన్నది.

భరత్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కశింకోట : అనకాపల్లి వై.ఎస్.ఆర్. పార్టీ నియోజకవర్గం ఇన్ చార్జ్ మలసాల భరత్ కుమార్ జన్మదిన వేడుకలు భాగంగా స్థానిక ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రక్త దాన శిబిరం జరిగింది, ఈ శిబిరంలో ముఖ్య అతిధిగా కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ భరత్ కుమార్ లాంటి యువకులు పార్టీ లో చురుకుగా పాల్గొనడము అభినంద నియము అన్నారు. విశాఖ రోటరీ క్లబ్ వైద్యులు, యువకులు నుండి రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు మలసాల రమణ రావు, ధనమ్మ, మాజీ గవర కార్పొరేషన్ బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ కలగ లక్ష్మి గున్నయ్య నాయుడు, జడ్పిటిసి సభ్యులు దంతులూరి శ్రీ ధర్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు, మలసాల కిషోర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్ల విల్లి శ్రీను, కరక సోమి నాయుడు, వియ్యపు భూలకనాయుడు, నీటిపల్లి దివాకర్, వైస్ ఏంపిపి నమ్మి మీణా గణేష్ సర్పంచ్‌లు, ఏం.పిటిసిలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, మలసాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ తెరిసా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీడికాద : మండల కేంద్రంలోని మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు రావాడ దేముదు నాయుడు ఆధ్వర్యంలో మంగళ వారం మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అల్బేనియ కలకత్తా నగరంలో మురికి వాడలో పిల్లలకు ఎన్నో సేవలు చేసారని అన్నారు మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి మోర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ మదర్ తెరిసా ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కనితి దేవుడమ్మ పెదపూడి మహా లక్ష్మి రావాడ పైడయ్య వేపచెద సింహాచలం రావాడ సన్యాసిరావు కనితి జాగారావు అయినీల్లు కొండమ్మ కంటిపాము రాము రావాడ విశ్వేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కోటవురట్ల : మదర్ థెరిసా సేవా సమితి అధ్యక్షులు పెంట గోపీనాథ్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలు, పాల ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అంద జేశారు. దేశంలో ఉన్న నిరుపేదలకు, అనాథ పిల్లలకు ఆమె అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ అనిల్ కుమార్, ఎంపీటీసీ రాంబాబు, వైద్యులు రోసి, కనకలక్ష్మీ, అనీషా, ఆస్పటల్ సూపర్వైజర్ త్రిమూర్తులు, ఏఎన్ఎంలు, మదర్ తెరిసా సేవా సమితి సభ్యులు అచ్చిరాజు, బూకా ఏసు, మైలపల్లి త్రిమూర్తులు, బోడపాటి అనంత కుమార్, పురం రాజు పాల్గొన్నారు.

మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు డిఐజి గోపీనాథ్ జెట్టి

విశాలాంధ్ర - అనకాపల్లి : పట్టణంలో గల మహిళ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా డిఐజి గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. తనిఖీల సందర్భంగా డిఐజీ మాట్లాడుతూ మహిళా పోలీస్ స్టేషన్ ద్వారా మహిళా భద్రతా చర్యలను మరింత బలపరచాలని, కౌన్సిలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, మహిళా చట్టాలు, పాక్సో ఆక్ట్, ర్యాగింగ్ నిరోధక చట్టం, ఈవ్‌టీజింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, శక్తి యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రచారం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ స్మార్ట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠినమైన ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలని, ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, మున్సిపల్ తదితర శాఖలతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీల ద్వారా జిల్లా పోలీస్ విభాగం మహిళా భద్రత ట్రాఫిక్ భద్రతా ప్రమాణాలను మరింతగా మెరుగుపరచే దిశగా కృషి చేస్తుందని డిఐజీ పేర్కొన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ వద్ద డిఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీమతి శ్రావణి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణలు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆరాటం

విశాలాంధ్ర - కే కోటపాడు : ఒకపక్క భోరున వర్షం.. మరో పక్క రైతుల్లో ఆందోళన. వరి నాట్లు వేసి యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. గత వారం రోజుల నుండి రైతులకు కంటిమీద కునుకు లేదు. అదును చూసి వ్యవసాయం చేయాలంటారు అదును దాటితే ఎన్ని ఎరువులు వాడినా వృధా ప్రయాసే.. అందుకే అన్నదాతలు యూరియా కోసం వర్షాన్ని కూడా లెక్కచేయకుండా రైతు సేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు. మంగళవారం మండలంలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలోని ఆర్ వై అగ్రహారం రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు వాగ్వివాదానికి దిగడమే కాకుండా కొంతసేపు తొక్కిసలాట కూడా జరిగింది. ఆర్ వై అగ్రహారం సచివాలయం పరిధిలో ఆర్ వై అగ్రహారం ఉగ్గినవలస పోతన వలస తో పాటు వారడ పంచాయతీకి చెందిన యడ్లవానిపాలెం చిరికివానిపాలెం రైతులకు సంబంధించి 250 యూరియా బస్తాలు శుక్రవారం రావడంతో రైతులు శనివారం ఉదయాన్నే క్యూ లైన్ లో గంటల తరబడి వేచియున్నారు. కంపెనీ వాళ్ళు స్టాక్ ఆన్లైన్ చేయకపోవడంతో ఆరోజు పంపిణీ జరగలేదు. ఆదివారం సెలవు కావడం సోమవారం ఇస్తారని ఆత్రుతతో వందల మంది రైతులు ఎదురుచూపులు చూసి వెనుతిరి గారు. మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాల వద్ద మంగళవారం యూరియా ఇస్తారని సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం 5 గంటల నుంచి ఒక్క బస్తా యూరియా కోసం ఆధార్ ,పాస్ బుక్ ,రేషన్ కార్డు , పలు రకాల ఆధారాలతో లైన్ లో ఉంచి పడి గాపులు కాశారు. ఉదయం నుంచి వర్షం పడటంతో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా యూరియా కోసం అన్నదాతలు రైతు సేవా కేంద్రం వద్ద బారులు తీరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇప్పటికే చాలా రోజులు అవ్వటం వలన యూరియా ఇప్పటివరకు రాకపోవడంతో వచ్చిన అరకొర యూరియా కోసం రైతన్నలు వాగ్వాదానికి దిగారు. ఒక పాసు పుస్తకానికి ఒక యూరియా బస్తా కూడా అందకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇంతవరకు మండలానికి 427 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని ప్రస్తుతం మండలంలో 84 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల స్థాయి అధికారులు చెప్తున్నారు. 84 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు అందుతుందా లేక రైతు భరోసా కేంద్రాల నుంచి పక్కదోవ పడుతుందా అని రైతులు ఆవేదన చెందుతున్నారు.

వైభవంగా చెవిటి నూకాలమ్మ పండుగ

విశాలాంధ్ర -యస్.రాయవరం : మండలంలో గుడివాడ పంచాయతీ కొత్త పోలవరంలో చెవిటి నూకాలమ్మ పండుగ వైభవంగా జరిగింది మంగళవారం ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయం అమ్మవారి ఆలయం కు వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు సాయంత్రం సారె ఊరేగింపుతో కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమ్మవారిని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ,మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ ,తుమ్మపాల నాగేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు తదితరులు దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ దూళి శ్రీనుబాబు, మాజీ సర్పంచ్‌లు నల్లవరాజు వెంకట్రాజు, శ్రీపతి రాజు స్థానిక పెద్దలు బొట్టా వరహాలు, గణపతిరాజు, మామిడి కృష్ణ, ధూళి అప్పారావు, ధూళి రాజు పాల్గొన్నారు.

విశాఖపట్నంలో ప్రజా సంకల్ప వేదిక ఉత్తరాంధ్ర జిల్లాల విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - మునగపాక : విశాఖపట్నంలో ప్రజా సంకల్ప వేదిక ఉత్తరాంధ్ర జిల్లాల సమావేశం జరగనుందని సమాచార హక్కు చట్టం ప్రజా సంకల్ప వేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ జగ్గఅప్పారావు (జగన్) తెలిపారు. సమావేశం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 31వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజా సంకల్ప వేదిక ఉత్తరాంధ్ర జిల్లాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించ నున్నారని జగ్గఅప్పారావు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మధిరే రంగసాయి రెడ్డి హాజరవుతారని, అతిథులుగా ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు జె.నరసింహమూర్తి, ప్రజా సంకల్ప వేదిక ప్రతినిధులు పి.నరేష్, బి.బంగార్రాజు,తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి సత్కరించి, అభినందించే కార్యక్రమాలు చేయనున్నట్లు, కార్యక్రమానికి ప్రజా సంకల్ప వేదిక సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.